నమస్తే తెలంగాణ
జోగులాంబ గద్వాల వనపర్తి
5 | మహబూబ్‌నగర్, బుధవారం 12 మార్చి 2025 | JOGULAMBA GADWAL WANAPARTHY

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మంగళవారం గులాబీ బాస్ కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ఎల్‌పీ సమావేశం జరిగింది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీలు చల్లా వెంకట్రామిరెడ్డి, నవీన్‌కుమార్‌రెడ్డి, శాసనమండలి, శాసన సభ్యులు హాజరయ్యారు.

సీసీ రోడ్డుకు అనుమతివ్వండి

- రైల్వే ఇంజినీర్‌కు మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వినతి



వినతిపత్రం అందజేస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ అర్బన్, మార్చి 11 : మహబూబ్‌నగర్ పట్టణంలోని మోతీన గ్‌లో ఉన్న ఫుడ్ కార్పొరేషన్ గోదాం ముందు మున్సిపాలిటీ నుంచి సీసీ రోడ్డు వేయడానికి రైల్వేశాఖ అనుమతివ్వాలని సి కింద్రాబాద్ రైల్వే భవనంలో రైల్వే డిప్యూటీ చీఫ్ ఇంజినీర్‌ను మంగళవారం మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కలిసి వినతిపత్రం అంద జేశారు. ఇందుకు రైల్వే అధికారి సాను కూలంగా స్పందించారు. ఆయన వెంట బీసీ మేధా వుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ తదితలున్నారు.



యాసంగి పంటలకు నీటి తడులు అందించలేక రైతులు పడుతున్న బాధలు వర్ణణాతీతం. చేతికొచ్చిన పంట కండ్ల ముందే ఎండిపోతుండడంతో దిగాలు చెందుతున్నారు. వర్షాలు సమృద్ధిగా పడినా.. ఎగువ నుంచి ప్రాజెక్టులకు వరద వచ్చినా.. ఎక్కువ మొత్తంలో నీటిని ఒడిసిపట్టకపోవడంతో డ్యాంలు, రిజర్వాయర్లలో నీటిమట్టం తగ్గిపోయింది. చెరువులు ఒట్టిపోగా.. బోర్లు అడుగంటాయి.. కాల్వల్లో జలకళ తప్పింది.. భూగర్భ జలాలు గణనీయంగా పడిపోయాయి. రైతు భరోసా అందకున్నా.. వ్యాపారుల వద్ద అప్పులు తెచ్చి మళ్లీ సాగు మొదలు పెడితే వారి ఆశలన్నీ అడుగంటాయి. వీటిని కాపాడుకునేందుకు రైతులు తాపత్రయపడుతున్నారు. దీంతో యాసంగి పంటల సాగు ప్రశ్నార్థకంగా మారగా.. ఎండిన పంటలు చూసి రైతులు గుండెలు బాదుకుంటున్నారు.

మక్తల్, మార్చి 11

- అడుగంటిన జలం.. ఎండుతున్న పాలం
- పంటలను కాపాడుకునేందుకు కర్షకుల పాట్లు
- వందల ఫీట్లు డ్రిల్లింగ్ చేసినా జాడలేని నీరు
- ఆగమవుతున్న యాసంగి రైతన్నలు

బోరుమంటున్నారు!

మక్తల్ మండలం మాధన్‌పల్లికి చెందిన హుస్సేనోళ్ల చిన్న రాములు రెండెకరాలలో వేరుశనగ, మరో ఎకరన్నరంలో వరి పంటలను సాగు చేశాడు. కొద్ది రోజులుగా బోరులో నీరు ఇంకిపోవడానికితోడు కరెంట్ కోతలతో పంటలకు సక్రమంగా నీరు పారని పరిస్థితి ఏర్పడింది. పంటలను కాపాడుకునేందుకు పాతాళగంగను పైకి తెచ్చేందుకు భగీరథ యత్నం చేశాడు. మంగళవారం పొలంలో రెండు బోర్లు 200 ఫీట్ల చొప్పున డ్రిల్లింగ్ చేయించినా వేసినా చుక్క నీరు పడలేదు. వీటి కోసం అదనంగా మరో రూ.50 వేలు, పంట పెట్టుబడికి రూ.80 వేలు చేసిన అప్పులు ఎలా తీర్చాలో మదనపడుతున్నాడు. గతంలో ఎన్నడూ ఇలాంటి కరువు రాలేదు. కేసీఆర్ సార్ హయాంలో రైతులు వ్యవసాయాన్ని పండుగలా చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక వ్యవసాయమంటేనే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు అప్పులు ఎలా కట్టాలో తెలియడం లేదని గుండెలు బాదుకుంటున్నాడు.

మక్తల్ మండలం గొల్లపల్లికి చెందిన రైతు కావలి అమ్రేశ్ తనకున్న 20 ఎకరాల్లో వరిని సాగు చేశాడు. సంగంబండ కాల్వ పూర్తిగా వట్టిబోవడం.. పొలంలో బోర్లు వేసినా చుక్క నీరు పడలేదు. దీంతో పంటను ఎలాగైనా కాపాడుకోవాలన్న తాపత్రయంతో పొలానికి కిలోమీటర్ దూరంలో ఉన్న తన ఇంటి స్థలంలో మంగళవారం బోరు వేయించాడు. ఇక్కడి నుంచి పైపులైన్ ద్వారా నీటిని పొలానికి పారబెట్టి పంటను కాపాడుకోవాలని నిర్ణయించాడు. కానీ తాను ఒకటి తలిస్తే విధి ఒకటి చేసిందన్నట్లు.. మొదటి బోరులో నీరు పడకపోడంతో మరోచోట డ్రిల్లింగ్ చేయించగా.. కొద్దిపాటు నీరు పడింది. ఇప్పటికే పంట పెట్టుబడికి రూ.లక్షల పెట్టుబడి పెట్టగా.. ఇప్పుడు బోరు కోసం మరోసారి ఆర్థికంగా ఇబ్బందులు తప్పలేదని సదరు రైతు వాపోయాడు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సంగంబండ కాల్వకు సాగునీటిని విడుదల చేస్తే తప్పా పంట పూర్తి స్థాయిలో చేతికొచ్చే పరిస్థితి లేదు.

చివరి రైతులకు ఉరి

- వనపర్తి జిల్లాలో లో వోల్టేజీతో ఎండుతున్న పంటలు
- బీఆర్ఎస్ పదేండ్లలో కనిపించని కరెంట్ సమస్య
- కాంగ్రెస్ ప్రభుత్వంలో మళ్లీ మొదలైన కష్టాలు
- ఆందోళ న చెందుతున్న రైతులు

వనపర్తి, మార్చి 11 (నమస్తే తెలం గాణ) : పెద్దమందడి మండలం జంగమా యిప్ల్లికి చెందిన చాకలి మహేశ్ యాసం గిలో 15 ఎకరాల్లో వరిసాగు చేశాడు. వీటిలో మహేశ్‌కు సొంతంగా 2 ఎకరాలుంటే, మిగి తా పాలిభాగస్తుల పొలంను కౌలుకు తీసుకు న్నాడు. సొంతంగా ట్రాక్టర్ ఉండటం వల్ల ఎక్కువ పొలం కౌలుకు తీసుకుని ఐదేం డ్లుగాచేస్తున్నాడు. ప్రస్తుతం మహేశ్‌కి చెందిన వరి పొలం 4 ఎక రాలు ఎండిపోయింది. నెల రోజుల కిందట లోఓ ల్టేజీతో ట్రాన్స్‌ఫార్మర్ కాలిపో యింది. ఇది సరి చేయడానికి నాలుగు రోజులు పట్టింది. తీరా తెచ్చిన త ర్వాత కూడా పని చేయకుండా సతాయించింది. మళ్లీ రెండు దఫాలు కొత్తకోటలోని ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రానికి తీసుకెళ్లాల్సి వచ్చింది. దీంతో బోరులో పుష్కలంగా నీరున్నా కరెంటు లేక సకాలంలో నీటిని అందించలేకపోవ డంతో పొలం ఎండిపో యింది.

వనపర్తి జిల్లాలో 1.85 ఎకరాల్లో..

జిల్లాలో వేసిన యాసంగి పంటలు రైతుల మెడకు ఉరి అన్నట్లుగా మారుతున్నాయి. వేలాది రూపా యలు పెట్టు బడులు పెట్టి చివరకు పంటలు ఎండిపోయే పరిస్థితిలో అన్నదాతలు ఆగమ వుతు న్నారు. గడచిన పదేండ్లలో కరవును మరిచిన ఈ ప్రాంతంలో మళ్లీ పాత పరిస్థితులు పున రావృతం అవుతుండడంతో అన్నదాతలను ఆందో ళనకు గురిచేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వ పుణ్యమా అంటూ కరెంటు లోఓ ల్టేజీ రైతుల పాలిట శాపంగా మారుతుంది. ఇప్పుడిప్పుడే ఎండలు ముదురుతున్న వేళ ముమ్ముందు ఎలాంటి గడ్డు పరిస్థితులుం టాయోనన్న బెంగ రైతుల్లో వ్యక్తవుతుంది. జిల్లాలో లక్షా 85వేల ఎకరాల్లో యాసంగి పంటలు సాగయ్యాయి. ఇందులో వరి శిస్తు మాత్రమే అధికంగా ఉంది. ఐదా రేండ్లుగా ఇలా రెండు పంటలు సమృద్ధిగా పండించిన రైతులు యథావిధిగా ఈ యాసం గిలోనూ ఎప్పటిలాగే పంటలు వేసుకు న్నారు. కొత్తగా వేసిన భూములు కావు.. పంటలు కావు. పదేండ్లుగా అవే సాగుబడులు.. లక్షణంగా పంటలు పండించిన పరిస్థితులు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం మళ్లీ అన్న దాతలకు కరెంటు కష్టాలు షురూ అయ్యాయి. వేసిన పంటలు చేతికి వస్తాయన్న గ్యారెంటీ లేదు. కాల్వల నుంచి నీరొస్తుందన్న నమ్మకం అంతకూ లేదు. యాసంగి పంటలు ఎండనివ్వం అంటున్న ప్రభుత్వానికి గ్రామాలకు వచ్చి చూస్తే వాస్తవ పరిస్థితులు అర్థమవుతా యని అన్న దాతలు బావురుమంటున్నారు.

ఎండిన పొలం ఏడెకరాలపైనే..

పెద్దమందడి మండలం జంగమాయిపల్లి గ్రామంలో గజ్జిలంగండి ప్రాంతంలో రైతులు వేసుకున్న యాసంగి చేలు ఎండిపోతున్నాయి. ఇప్పటికే ఏడు ఎక రాలకు పైగా ఏడుగురు రైతుల వరి పొలాలు ఎండిపోయాయి. మునుముందు ఇంకా మరిన్ని పొలాలు ఎండిపోయే అవ కాశం ఉన్నది. ఇప్పటి వరకు ఎండిన పొలాల లెక్కన చూస్తే.. చాకలి మహేశ్ 4 ఎక రాలు, చిన్నమన్యం ఎకరన్నర, పాను గంటి రాజు ముప్పావు ఎకరం, పి వెంకటయ్య అరఎకరం, సత్తయ్య అర ఎకరం, మద్దిగట్ల విజయ్ అరఎకరం వరి పొలం ఎండింది. ఇదంతా ఈ ఒక్క ఏరియాలోని రైతులదే. ఇవన్ని కూడా కేవలం కరెంటు లోఓ ల్టేజీ సమస్య తోనే ఎండుతు న్నాయి.

జంగమాయిపల్లిలో రైతు చాకలి మహేశ్ పంట ఎండిపోవడంతో గొర్రెలను మేపుతున్న దృశ్యం

పెద్దమందడి మండలం జంగమాయిపల్లిలో ఎండిన వరిని చూపిస్తున్న రైతు చిన్న మన్యం

ప్రభుత్వం ఆదుకోవాలి

లోవోల్టేజీతో ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడం వల్ల నా వరి చేను నాలుగు ఎకరాలు ఎండి పోయింది. కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేసేందుకు పది రోజులు సమయం పట్టింది. ఈ పది రోజుల్లోనే చేను దెబ్బతిన్నది. పైకి పచ్చగా కనిపించినా నెర్రెలిచ్చింది. ఇక దానికి నీరు కట్టడం అయ్యేపని కాదని గొర్రెలకు మేతగా ఇచ్చినం. మా రెక్కల కష్టం.. పెట్టుబడి అంతా పోయింది. ఇలా లోఓల్టేజీతో ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతోనే నాలుగు ఎకరాల వరి చేను గొర్రెల పాలైంది. ఇంకా పదెకరాల వరి వేశాను. పంట చేతికొస్తుందన్న గ్యారెంటీ లేదు. ఏమైనా మాకు కష్టకాలమే కనిపిస్తుంది. మా పంట నష్టాన్ని ప్రభుత్వమే భర్తీ చేయాలి.

– చాకలి మహేశ్, రైతు, జంగమాయిపల్లి, పెద్దమందడి మండలం

ట్రాన్స్‌ఫార్మర్ ఇవ్వడంతో..

నా వరి పొలం అర ఎకరం ఎండి పోయింది. వారం రోజుల కిందట మాకు ట్రాన్స్‌ఫార్మర్ ఇవ్వడంతో ఎండిన వరి చేను మళ్లీ తిరగబడింది. లోఓల్టేజీతో రెండు నెలలుగా ఇబ్బందులు పడ్డాం. నీళ్లు పుష్కలంగా ఉన్నాయి. కరెంటు లోఓల్టేజీతోనే మాకు సమస్య ఏర్పడింది. కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో కొంత ఉపశమనం కలిగింది. లేకుంటే ఉన్న పొలం ఎండిపోయేది. ఇతర రైతుల పొలాలు ఎండిపోతున్నాయి. ఈ రెండు నెలలు పంటలు చేతికి వచ్చేదాకా కష్టంగా ఉంది. ఒకచోట కరెంటు సమస్య ఉంటే, మరోచోట బోర్లు ఎండిపోతున్నాయి.

– మద్దిగట్ల విజయ్, రైతు, జంగమాయిపల్లి, పెద్దమందడి మండలం

ఎండుతున్న పంటలు

- దేవరకద్ర మండలంలో వరిని పరి శీం చిన అధికారులు

మీనుగోనిపల్లిలో ఎండిన పంటలను పరిశీలిస్తున్న అధికారులు

దేవరకద్ర, మార్చి 11 : మండలంలోని గోపన్‌పల్లి, డోకూర్, మినుగోనిపల్లి తదితర గ్రామాల్లో భూగర్భజలాలు అడుగంటి పోవడంతో బోరు బావులు ఎండి పంటలు పూర్తిగా ఎండిపోతు న్నా యని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోటి ఆశలతో రైతులు సాగు చేసిన పంటలు చేతికి రాక పోవ డంతో ఏం చేయాలో పాలుపోని పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే పంటలు పొట్టద శలో ఉన్నా యని వీటికి 15 రోజుల పాటు సాగునీరు అందిస్తే పంటలు చేతికి వచ్చే అవకాశం ఉందని రైతులు పేర్కొం టున్నారు. అయితే సోమవారం మండలంలోని గోపన్‌పల్లి, డోకూర్, మినుగోనిపల్లి గ్రామాల్లో ఏడీ యశ్వం త్‌రావు, తాసీల్దార్ కృష్ణయ్య, ఇరి గేషన్ ఏఈ హరింద ర్‌రెడ్డి, ఏవో రాజేందర్ అగర్వాల్, ఆర్ఐ శర త్‌రా యక్ ఎండిన పంటలను పరి శీం చారు.

బోర్లల్లో నీరు రావడం లేదు..

మీనుగోనిపల్లి గ్రామంలో తనకున్న రెండెకరాల్లో ఒక బోరు ఉండడంతో మొత్తం వరి పంటను సాగు చేశాను. అయితే కొద్ది రోజులుగా బోరులో నీరు రావడం లేదు. దీంతో దాదాపు అర ఎకరం వరకు పంట పూర్తిగా ఎండిపోయింది. ప్రభుత్వం ఎండిన పంటలను పరిశీలిం చి నష్టపరి హారం చెల్లించి ఆదుకోవాలి.

– నర్సింహులు, రైతు, మీనుగోనిపల్లి, దేవరకద్ర మండలం

కోయిలకొండ మండలంలో వరిపంటను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

మందిపల్లిలో రైతులతో మాట్లాడుతున్న నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్

కలెక్టరమ్మా.. కనికరించండమ్మా..

- తమ పంటలను నీళ్లిచ్చి కాపాడాలని అన్నదాతల విజ్ఞప్తి

మహబూ బ్‌నగర్ కలెక్ట రేట్/ధన్వాడ, మార్చి 11 : అప్పులు చేసి ఆశతో సాగు చేసిన పంటలు నీళ్లు లేక ఎండిపోతు న్నాయి.. మమ్మల్ని కాపా డండి కలెక్టరమ్మా అంటూ మహబూ బ్‌నగర్, నారా యణపేట జిల్లాల్లో కలెక్టర్లకు రైతులు మొర పెట్టుకున్నారు. పాల మూరు జిల్లా కోయిల కొండ మండలంలోని పలు గ్రామాలను మంగళవారం కలెక్టర్ విజయేందిర బోయి సందర్శించారు. పలు వురు రైతులు తమ పంటలను కాపా డాలని ఆమె దృష్టికి తెచ్చారు. భూగర్భజలాలు అడుగంటి పంటలు చేతికొచ్చే సమయానికి ఎండుముఖం పడుతు న్నా యని, వ్యవసా యం పైనే ఆధారపడి బతుకుతున్న మమ్ములను గట్టెక్కిం చాలని తమ గోడు వెల్ల బోసుకున్నారు. సంగనోనిపల్లి గ్రామ రైతు టి.నరేందర్‌రెడ్డి ఒక ఎకరాలో వేసిన వరి పంట బోరులో నీటి మట్టం తగ్గి ఎండుముఖం పట్టింది. అలాగే రెండెక రాల్లో వరి వేస్తే బోరులో నీళ్లు లేక పంట ఎండుతున్నదని శేరి వెంకటా పూర్ రైతు శ్రీధర్‌రెడ్డి వాపో యాడు స్పందిం చిన కలెక్టర్ పంటలకు నీళ్లందించేం దుకు తగిన చర్యలు చేప ట్టాలని ఆదేశించారు. అలాగే నారా యణపేట జిల్లా ధన్వాడ మండలం మందిపల్లికి చెందిన రైతు నర్సింహులు సాగు చేసిన వరి పంటను కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరి శీం చారు. నాలుగెక రాల్లో సాగు చేయగా.. నీళ్లు అందక ఎండిపోయే దశకు చేరిందని రైతు వాపో యాడు. గతేడాది వరి సాగుకు సమస్య రాలేదని, ఈ వేసవి ప్రారంభంలోనే భూగర్భజలాలు తగ్గిపోయి నిండా మునిగిపోయే పరిస్థితి దాపురిం చిందని ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో పరి శీంచి నివేదిక ఇవ్వాలని డీఏవోను కలెక్టర్ ఆదేశించారు.

పాల ధరలు తగ్గించొద్దు

కల్వకుర్తి, మార్చి 11 : రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశ పూర్యకంగా ప్రభుత్వరంగ సంస్థ అయిన విజయ డెయిరీని నిర్వీర్యం చేసే దిశగా దుర్మార్గపు కుట్రలకు తెర తీస్తున్నదని మంగళవారం తెలం గాణ రైతు సంఘాల ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్ట ణంలో పాడి రైతులు నిరసన చేప ట్టారు. ఈ సందర్భంగా ధర్నాలో పాడి రైతుల సంఘం నాయకులు మాట్లాడుతూ.. రైతు సంక్షేమ ప్రభుత్వమని ఊకదంపుడు ఉప న్యా సాలిస్తున్న రేవంత్ సర్కార్ ఆచర ణలో మాత్రం ఇబ్బందులకు గురిచేస్తున్నదని మండిప డ్డారు. పోసిన పాలకు నెలనెలా బిల్లులు ఇవ్వకుండా కన్నీరు పెట్టిస్తున్నదని ఆందో ళన వ్యక్తం చేశారు. దాదాపు 5బిల్లులు రైతులకు చెల్లిం చాల్సి ఉందని పేర్కొన్నారు. విజయ డెయిరీని ఎత్తివేసే ఉద్దేశంతోనే ప్రభుత్వం రైతులు పోసే పాలకు ధరలు తగ్గిం చాలనే దుర్మార్గపు ఆలోచనలు చేస్తున్నదని, పాలు రావడం లేదనే నేపంతో డెయిరీ మూసివేసేం దుకు దుర్మార్గపు చర్యలు పాల్పడుతున్నదని ఆగ్రహిం చారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం పాల ధరలను తగ్గిం చొద్దని, గత ప్రభుత్వం ఇచ్చిన విధంగా రూ.4 ఇన్సెంటివ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్య క్రమంలో కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరి ధిలోని పాడి రైతులు పాల్గొన్నారు.

కల్వకుర్తిలోని పాలమూరు చౌరస్తాలో ధర్నా చేస్తున్న పాడి రైతులు

రోబోలతో రెస్క్యూ ఆపరేషన్

- ఘటనా స్థలానికి అన్వీ రోబోటిక్స్ సంస్థ ప్రతినిధులు
- మూడు రోబోలతో కమ్యూనికేట్‌కు ఏర్పాట్లు
- టన్నెల్ లోపల 20మీటర్లు ప్రమాదకర పరిస్థితి
- పనులను పర్యవేక్షిస్తున్న ఇంజినీర్లు, అధికారులు

అచ్చం పేట, మార్చి 11 : దోమల పెంట ఎస్ఎ ల్బీసీ సొరంగంలో టీబీఎం మీషన్ ముందు భాగంలో 20మీటర్లు అత్యంత ప్రమాదకరంగా మార డంతో అక్కడ రెస్క్యూ బృందాలు వెళ్లే అవ కాశం లేదు. అక్కడ రోబోలను దింపి సహా యక చర్యలు చేప ట్టేం దుకు అధికార యంత్రాంగం చర్యలు చేప ట్టింది. ఏ-1 బెస్ట్ కెమెరా సదుపాయం గల హైదరాబా ద్‌లోని అన్వీ రోబోటిక్స్ సంస్థకు చెందిన ప్రతిని ధులు విజయ్, అక్షయ్ లోకో ట్రైన్‌లో సొరంగంలోకి వెళ్లారు. ఆఫీసులో కమ్యూని కేషన్ వ్యవస్థ ఏర్పాట్లను ప్రారంభించారు. ప్రమాద ప్రదేశంలో చేపట్టే సహా యక చర్యల్లో ఎలాంటి ప్రాణనష్టం సంభవించకుండా రోబోల సహాయక చర్యలు ఉపయో గిం చుకోనున్నారు. బుధవారం ఉదయం నుంచి మూడు రోబోలను రంగంలోకి దింపను న్నారు. ఆపరేట్ చేసేందుకు మాస్టర్ రోబో కీలకంగా మారనున్నది. మూడు రోబోలను నేడు టన్నె ల్‌లోకి పంపిం చనున్నారు. మాస్టర్ రోబో ద్వారా ఈ మూడు రోబోలు ఆటో మెటిక్‌గా పనిచేసే విధంగా టన్నెల్ బయట కార్యాలయంలో కమ్యూని కేషన్ సెటప్ ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి ఆపరేట్ చేస్తారు. ఈరోజు రాత్రి వరకు టన్నె ల్లో 3 రోబోలు చేరుకుం టాయి ఒక రోబో మట్టి, బురద, తొ లగించడం, ఇంకో రోబో నీళ్లను తొలగించడం, మరో రోబో రాళ్లను తొలగించి చూర్ణంగా మార్చడం తదితర పనులు చేపట్టనున్నట్లు ప్రతిని ధులు తెలిపారు.

18వ రోజుకు చేరుకున్న రెస్క్యూ ఆపరేషన్

రోబోతో సంస్థ ప్రతినిధులు

ఎస్ఎ ల్బీసీ సొరంగంలో చిక్కుకున్న వారికోసం 18రోజులుగా 14 సంస్థల బృందాలు సహా యక చర్యలు చేపడుతున్నారు. ఏడుగురి మృతదేహాల కోసం అన్వేషణ కొనసాగుతున్నది. ఉదయం అన్వీ రోబో నిపుణుల బృందంతోపాటు 110 మంది సహా యక బృందం లోపలికి వెళ్లారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక వాహనంలో మాస్టర్ రో బోను తీసుకువచ్చారు. టీబీఎం ముందుభా గంలో 20మీటర్లు అత్యంత ప్రమాదకర పరిస్థితి నెల కొన డంతో అక్కడికి రెస్క్యూ బృందాలు వెళ్ల లే పరిస్థితి నెలకొన్నది. సింగరేణిలో ఉపయో గిం చే దుంగలను టన్నె ల్‌లో ఏర్పాటు చేశారు. దుంగలు అమర్చుకుంటూ సహా యక చర్యలు చేప డుతు న్నారు. అక్కడ పైభా గంలో సెగ్మెంట్లు డ్యామేజ్ అయ్యి ఉండడంతో అక్కడ సహా యక చర్యలు చేపట్టే క్రమంలో కూలిపడే అవకాశం ఉందని అంటున్నారు.

సహాయక చర్యలు చేపడుతున్న కార్మికులు

కేరళ క్యాడవర్ డాగ్స్, జీపీఆర్ ర్యాడర్ గుర్తించిన డీ-1, డీ-2 ప్రదేశాల్లో తవ్వకాలు చేపడుతున్నారు. డీ-2 ప్రదేశంలో రాబిన్ కంపెనీ ఆప రేటర్ గురుప్రీత్‌సింగ్ మృతదేహం బయటపడడంతో అట్టి ప్రదేశంలో మిగిలిన వారిలో ఎవరివైనా మృత దేహాలు ఉండే అవ కాశం ఉందని తవ్వకాలు జరు పుతున్నా ఆచూకీ లభించడం లేదు.

ఎప్పటికప్పుడు అధికారుల సమీక్షలు

రాష్ట్ర, కేంద్ర విపత్తు నిర్వహణ సంస్థలు, ఎన్‌జీఆర్ఐ, డాగ్ స్క్వాడ్ బృందాలు ప్రమాద ఘటనలో జాడ తెలియకుండా పో యిన మిగిలిన కార్మికులు, ఇంజినీర్ల కోసం అవిశ్రాంత కృషి చేస్తున్నాయి. రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవిందర్‌కుమార్, కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునా థ్‌సమీక్ష నిర్వహించారు. సహా యక చర్యల్లో రోబోలను విని యోగించాలని ప్రభుత్వ నిర్ణయం మేరకు అన్వీ రోబోటిక్స్ సంస్థకు చెందిన ప్రతిని ధులు ఆఫీసులో కమ్యూనికేషన్ వ్యవస్థ ఏర్పాట్లను ప్రారం భిం చినట్లు వివరిం చారు. ప్రమాద ప్రదేశంలో చేపట్టే సహా యక చర్యల్లో ఎలాంటి ప్రాణనష్టం సంభవిం చకుండా రోబోల సహా యక చర్యలు ఉప యోగించుకుం టున్నట్లు తెలిపారు.